# ఉడత సాయం

వేలూరు మునుస్వామి

**ఇంటి చుట్టూ రకరకాల చెట్లు, పచ్చనిపచ్చిక ఉండడంతో ఉషోదయమై చాలాసేపైనా రాత్రి కురిసిన మంచు తడి ఇంకా ఆరలేదు. చెట్ల సందుల్లోంచి బాలభానుని కిరణాలు కనువిందుగా ప్రసరిస్తున్నాయి.**

ఓ ఉడత బెదురు బెదురుగా చూస్తూ పండ్ల చెట్లమధ్య ఓ కొమ్మ నుండి మరో కొమ్మకు గెంతుతోంది. చెట్టు మొదటదాకా వస్తుంది. అంతలోనే ఎవరో తరుముతున్నట్టు పైకెళ్తోంది. దాని ఒంటిపై చారలు చూడముచ్చటగా ఉన్నాయి. స్వతసిద్ధమైన మృదు శరీరంతో పక్షిలా సునాయాసంగా అటుఇటు ఎగురుతున్న ఆ దృశ్యాన్ని మేడ పెరేప్ నానుకుని కన్నార్పకుండా చూస్తూ ఆనందిస్తున్నాడు రమ్మి.

'ఓరి, ఇక్కడున్నావా? ఇళ్ళంతా వెతుకుతున్నాను నీకోసం! అమ్మ పిలుస్తోంది, టిఫిన్ తిందువుగానిరా....' అంటూ అప్పుడే అటొచ్చాడు విశ్వనాథం.

ఉడత సందర్శ్యనంలో ఉన్నరమ్మి అతన్ని పట్టించుకోలేదు. విశ్వనాథానికి ఒళ్ళుమండిఇది.

"పెద్దముండావాణ్ణి! నీకోసం ఇన్ని మెట్లెక్కి రొప్పుతూ వస్తే కదలవేం? ఏం చూస్తున్నావ్‌రా అక్కడ"

తర్జనితో జామ చెట్టుకేసి చూపించాడు మనవడు 'ఆఉడత కనిపిస్తోందా తాతయ్యా....'

కళ్ళమీద చెయ్యాన్చి అటుకేసి దృష్టి సారించాడు విశ్వనాథం 'దాన్నట్రా నువ్వు చూస్తున్నదీ... లంకకు సేతువుకట్టడంలో సాయపడిందనీ రాముడు ముచ్చటపడి వీపు నిమిరాడట! అప్పట్నుంచీ ఆ జాతికి ఒంటిపై చారలేర్పడ్డాయి, ఉడతసాయం అనీ సామెత పుట్టుకొచ్చింది. మనతోట విడిచి అదెక్కడికీ పోదు. అమ్మ ఎదురు చూస్తుంటుంది. కావాలంటే మళ్ళీ వచ్చి చూద్దువుగానిరా....' మనవడి చెయ్యి పట్టుకొని ఈడుస్తున్నట్లుగా మెట్లకేసి నడిచాడు.

ఏ కళనున్నాడో రమ్మి, తాతయ్యకు ఎదురు తిరగలేదు సరికదా ప్రశ్నలు వేయ మొదలెట్టాడు.

'మనల్ని చూస్తే ఉడత ఎందుకు బెదిరి పారిపోతుంది?'

'దాన్ని చూస్తూ ఆకలి దప్పలు మరుస్తున్నావే, అదే చేతచిక్కితే ఊపిరాడనిస్తావా?! ముద్దాడుతూ, నిమురుతూ, స్వేచ్ఛగా పారిపోనీక పంజరంలో పెట్టి బంధిస్తావనే ముందుచూపుతో అలా బెదిరి పారిపోతుంటుంది?'

'అదేం తింటుంది తాతయ్య?'

'తినగలిగిందే తింటుందికానీ, ఇదే ఆశక్తి చదువుమీద. చూపెట్టు భడవా! వృద్ధిలోకొస్తావు....'

'ఎప్పుడూ తిడుతుంటావు, నీతో సావాసం చెయ్యను ఫో..... బుంగమూతి పెట్టి తాతయ్య పట్టునుంచి తన చేతిని విడిపించుకున్నాడు రమ్మి'

ఆ సరికే మేడదిగేశారిద్దరూ.

టేబుల్ మీద టిఫిన్ ఐటమ్స్ సర్దుతున్న కామాక్షికి కొడుకు మాటలు వినిపించాయి.

'రమ్మి మీతో సావాసం చెయ్యనంటున్నాడు. ఏమైనా అన్నారా?' మామగారినుద్దేశించి అంది.



'పసివాడు కదమ్మా! మంచి చెప్పబోతే విసుగే.... వాడి వయస్సు లక్షణమే అంత.....' చిన్నగా నవ్వుతూ కుర్చీలో కూర్చున్నాడు విశ్వనాథం.

'తాతయ్యనలా కసురుకోవచ్చా రమ్మి! తప్పుకదూ.....' తల్లి మందలిస్తుంటే కిక్కురుమనలేదు రమ్మి.

ఆవేళ ఆఫీసుకు శెలవు కావడంతో తాపీగా ఇంటిముందు లాన్‌లో కూర్చుని పేపరు తిరగేస్తున్నాడు శ్రీధర్, సమీపాన్నే బంతితో ఆడుకొంటున్నాడు రమ్మీ, టీ కప్పుతో లోపల్నుండి దిగబడింది కామాక్షి, టీ తీసుకొంటూ భార్యతో కబుర్లకు మళ్ళాడు శ్రీధర్, ఉన్నట్లుండి వీధిలో కలకలం రేగింది.

అదేవిటో చూడాలనే ఉత్సుకతతో దంపతులటు సాగారు, తోక వెంబడి నారాయణలా పుత్రరత్నము షరేసరి!

స్పీడ్‌గా వెళ్తున్నకారు ఎదురొస్తున్న సైకిలిస్ట్‌ను ఢీ కొంది. సైకిల్ ఏ పార్ట్‌కా పార్ట్, వ్యక్తి ' నెత్తుటి మడుగులో.....'పోలీస్ కేసిది! మనం ముట్టుకోనువీల్లేదు, కోర్టు సాక్ష్యాలు ఎందుకొచ్చిన లంపటం.....

'మనిషి చావు బ్రతుకుల్లో ఉన్నాడు మానవత్వం ఇలాంటి సందర్భాల్లోనే చూపాలి. ముందు ఇతన్ని ఏదైనా హాస్పిటల్‌లోకి తరలించే ప్రయత్నాలు చూడండి!'

'ఢీ కొనడమే తరువాయి కారతను తుఱ్ఱుమన్నాడు. మధ్యలో మనదా బాధ్యత...



అక్కడ గుమికూడిన జనం రకరకాలుగా కలగ చేసుకొంటున్నారే కానీ తక్షణ కర్తవ్యానికి దిగేవారే కరువయ్యారు. పరిస్థితి చూసి తనవంతు సాయం చేయాలని జనాన్ని తోసుకుంటూ బాధితున్ని సమీపించబోయాడు శ్రీధర్, సరిగ్గా అదే సమయాన-

'మీ ఆఫీసర్ ఫోన్ చేశారు శ్రీధర్! ఏదో అర్జంట్ మ్యాటరట. ఉన్నఫళాన నిన్ను మాట్లాడమంటున్నారు....' వెనుకనే కబురుతెచ్చాడు తండ్రి.

చేతికందిన పెద్ద నోటు జేబులోంచి తీసి ఒకరికిచ్చి బండి ఛార్జీల కుపయోగపడ్తుంది, ఉంచండి! 'ఇతన్ని శీఘ్రంగా ప్రభుత్వాసుపత్రికి తరలించండి. లేకుంటే దక్కేలాలేదు....' అన్జెప్పి చరచర ఇంట్లోకి దారితీశాడు శ్రీధర్. అంతా గమనిస్తున్న రమ్మీకి. ఉదయాన్నే ఉడత గూర్చి తాతయ్యతో ఘర్షణ;

'సాటివ్యక్తికి సాయం చెయ్యలేకపోయినా ఫర్వాలేదు కానీ చీమతలంత హాని తలపెట్టినా అదే మహాపాపం!' అని ఆ ముందురోజే స్కూల్లో మేష్టారు బోధ స్మృతిపథంలో మెదిలి-

'ఇప్పుడు డాడీ చేసింది ఉడత సాయం లాంటిదేకదూ తాతయ్యా?' అనడిగాడు అతని పక్కకు చేరి.

మనవడికి వెంటనే సమాధానం ఇవ్వలేదు విశ్వనాథం. తలపండిపోయి, జీవిత సత్యాలెన్నో కాచివడబోసిన అతని మస్తిష్కం ఇలా మెట్టవేదాంతంలో పడింది;

'ఇలా ప్రమదాలపాలై, ఆయుష్షు మూడి రోజుకు సగటున ఎందరు రాలిపోతున్నారో?! చావునుండి తప్పుకోవడం మనిషికి అసాధ్యమైనా, పొద్దున్లేచింది మొదలు (బీద, గొప్ప అనే తేడాలేక వారి వారికి తగ్గట్లు) అన్నీ సమస్యలతోనే గడిచిపోయే మనిషికి శాశ్వత పరిష్కారం ఓ విధంగా ఈ చావేనేమో.... '


*With Best Compliments from :*

☎ 470949

**RATNA AUTOMOBILES**

Hero-Puch Distributor
LML VESPA Servicing Point

**Prop. D.S.Pramod Kumar**
**Near Chennupati Petrol Bunk**
**Labbipet, VIJAYAWADA - 10**